జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
బుధవారం, డిసెంబర్ 10, 2025 పేజీలు: 6







## గ్రామపంచాయతీ మొదటి విడత
# ఎన్నికలకు పూర్తి సిద్ధత

**- 129 గ్రామాల్లో పోలింగ్, వెబ్‌కాస్టింగ్-భద్రతతో పకడ్బందీ ఏర్పాట్లు**



మహబూబ్ నగర్ డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. -మిగతా 2లో







# ముగిసిన మొదటి విడత ప్రచారం

## మద్యం దుకాణాలు మూసివేతకు ఆదేశాలు

**మహబూబ్ నగర్ డిసెంబర్ 9 ( ప్రజాజ్యోతి బ్యూరో )** డిసెంబర్ 11వ తేదీన జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమాలను కట్టుదిట్టం చేస్తూ అధికారులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల నిర్వహణ నిబంధనలకు అనుగుణంగా మంగళ వారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం అధికారికంగా ముగిసింది. ఎన్నికలు జరగనున్న గండీడ్, నవాబ్ పేట, రాజాపూర్, మహమ్మదాబాద్ మహబూబ్ నగర్ మండలాల్లో మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి సెక్షన్ 163 బీ ఎన్ ఎస్ ప్రకారం నిషేధాజ్ఞలు అమలులోకి వచ్చాయి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది సమూహంగా గుమిగూడడం నిషేధం అని అధికారులు స్పష్టం చేశారు. ఇక, ఎన్నికల ప్రభావం లేకుండా ఉండేందుకు పోలింగ్ ప్రాంతాల్లోని అన్ని మద్యం దుకాణాలను కూడా మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 11వ తేదీ పోలింగ్, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. డిసెంబర్ 11వ తేదీ గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడనుంది. అనంతరం అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని సమాచారం. లెక్కింపు ముగిసిన వెంటనే ఫలితాలు ప్రకటించనున్నారు.

## ఎన్నికల సిద్ధతలపై
# పక్కా పర్యవేక్షణ

**- పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రంను పరిశీలించిన కలెక్టర్ విజయేందిర బోయి**



2 లో

## గ్రామ అభివృద్ధికి కలహాలు లేని
# పాలన అవసరం

**కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థికి ప్రజాభిమానం పెరుగుతోంది : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి**



2 లో

# ఎన్నికల సిద్ధతలపై పక్కా పర్యవేక్షణ

**మహబూబ్ నగర్ డిసెంబర్ 09 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఎన్నికల సామగ్రి పంపిణీని పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు జిల్లా అధికారులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం పర్యవేక్షించారు.
కేంద్రంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లు, సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను సమీక్షించిన కలెక్టర్, సిబ్బంది, బృందాలు వచ్చిన వెంటనే సామగ్రి పంపిణీ వేగంగా జరిగేలా ప్రత్యేక డెస్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. "పోలింగ్ బృందాలు వచ్చిన క్రమానుసారం రిజిస్ట్రేషన్ నుండి మెటీరియల్ అందజేసే వరకు మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలి. ఎక్కడైనా ఆలస్యం లేదా అయోమయం తలెత్తకుండా సూచిక బోర్డులు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలి" అని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
అలాగే భద్రత, పర్యవేక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శాఖ అధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలకు పూర్తి సిద్ధత

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినితో మంగళవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కలెక్టర్ ఏర్పాట్ల వివరాలు వెల్లడించారు. జిల్లాలో గండీడ్, మహమ్మదాబాద్, నవాబ్‌పేట్, రాజాపూర్, మహబూబ్‌నగర్ మండలాల్లో మొత్తం 129 గ్రామపంచాయతీలు, 923 వార్డుల్లో పోలింగ్ జరగనుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు శిక్షణ పూర్తయిందని, మూడవ దశ ర్యాండమైజేషన్ అనంతరం పోలింగ్ సిబ్బంది పోస్టింగ్ పూర్తయినట్లు వివరించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, 3 లొకేషన్లలో 24 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, 31 లొకేషన్లలో 262 కేంద్రాల్లో మైక్రో ఆబ్జర్వర్లు నియమించామని చెప్పారు. పోలింగ్ రోజు సిబ్బంది రవాణా, పార్కింగ్, భోజనం, వసతి వంటి సౌకర్యాలు సిద్ధం చేశామని, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు పూర్తి చేశామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా సాగేందుకు పూర్తి భద్రతా ఏర్పాట్లు చేశామని, క్రిటికల్ కేంద్రాల్లో స్ట్రైకింగ్ ఫోర్సులు మోహరించామని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి మాట్లాడుతూ వెబ్‌కాస్టింగ్, పరిశీలన వ్యవస్థలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ:"పోలింగ్ రోజున ఉదయం 9, 11, మధ్యాహ్నం 1 గంటలకు పోలింగ్ శాతం వివరాలను వెంటనే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఫార్మాట్‌లో పంపాలి. టీ–పోల్‌లో ఫలితాలను వెంటనే అప్‌లోడ్ చేయాలి" అని సూచించారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, జెడ్‌పీసీ ఈఓ వెంకటరెడ్డి, ఆర్డీవో నవీన్, ఎస్డిసి రామిరెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కలహాలు లేని పాలన అవసరం

**మహబూబ్ నగర్ డిసెంబర్ 09 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని కోడూరు గ్రామంలో ప్రజలు మార్పుకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఈటే ఉమాదేవి రవీందర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించిన ఆయన, కోడూరులో అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే కలహాలు లేని గ్రామ పాలన అవసరమని పేర్కొన్నారు. "గత పది సంవత్సరాలుగా అభివృద్ధి పేరుతో ఏమీ జరగలేదు. సొంత బిడ్డను సరిగ్గా చూసుకోలేని వారు, గ్రామ ప్రజలను ఎలా చూసుకుంటారు?" అని ఎద్దేవా చేసిన ఎమ్మెల్యే, కోడూరు ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టడానికి ఈ ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఉమాదేవి రవీందర్ సేవాభావంతో ముందుకు వస్తున్న నాయకురాలని పేర్కొన్న ఆయన, గ్రామ అభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తన ప్రభుత్వ పథకాలను గుర్తు చేస్తూ, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రేషన్ షాపుల్లో సన్నబియ్యం, 2 లక్షల రైతు రుణమాఫీ, ఇండ్ల లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి

**- ఒక్క మారు అవకాశం ఇవ్వండి**
**- గ్రామంలో అభివృద్ధి చేసి చూపిస్తా**
**- పదరా ఇండిపెండెంట్ అభ్యర్థి రాయల ఎల్లమ్మ శ్రీనివాసులు**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
నాగర్ కర్నూల్ జిల్లా పదరా గ్రామపంచాయతీ ఇండిపెంటర్ ఇండిపెండెంట్ అభ్యర్థి రాయల ఎల్లమ్మ శ్రీనివాసులు గ్రామ ప్రజలతో కలిసి ప్రచారంలో దూసుకెళ్తున్నారు. మంగళవారం ప్రచారంలో భాగంగా పదర గ్రామంలోని బిజెపి,బి ఆర్ఎస్ సిపిఐ అన్ని పార్టీల నాయకులతో కలిసి ప్రచారాన్ని ముమ్మరంగా చేశారు. ఈ సందర్భంగా ఇండిపెండెంట్ అభ్యర్థి రాయల ఎల్లమ్మ శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక్క మారు ప్రజలు మమ్మల్ని సర్పంచ్ గా అవకాశం కల్పించాలని గ్రామంలోని అన్ని కులాల వారిని ఆమె విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్ గా మమ్మల్ని ఆశీర్వదిస్తే ప్రజల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనా తో పాటు విద్య వైద్యం ఉపాధి కల్పన పై దృష్టి సారిస్తానని భరోసా కల్పించారు. ప్రచారంలో గోలి శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్ నాయకులు తదితరులు ఉన్నారు



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో మంగళవారం రోజు సోనియాగాంధీ జన్మదిన వేడుకలతో కలకలలాడింది తెలంగాణ తల్లి ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో భారీగా చేరుకున్న కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరిపారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలు సోనియా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ జై సోనియా జై కాంగ్రెస్ నినాదాలతో బస్టాండ్ ప్రాంతాన్ని మార్మోగించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి, గోపి, బాలపిరు నక్క విష్ణు బసవరాజ్ గౌడ్ యాదయ్య వెంకట్ రెడ్డి భరత్ కుమార్ రెడ్డి పెబ్బేటి మహేష్ కావాలి మహేష్ శివ తదితరులు పాల్గొన్నారు



## సర్పంచ్ గా ఒకసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం

**–మహిళల సాధికారతకు కృషి చేస్తా**
**– గ్రామంలో బస్టాండ్ ఏర్పాటుతో పాటు.. టాయిలెట్ల ఏర్పాటుకు కృషి**
**–పదరా గ్రామం కాంగ్రెస్ అభ్యర్థి నల్ల పోతుల అనిత ప్రేమ్ కుమార్**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**



గ్రామ సర్పంచ్ గా ఒకసారి అవకాశం ఇస్తే గ్రామంలో మౌలిక వసతులతో పాటు అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని, కాంగ్రెస్ అభ్యర్థి నల్లపోతుల అనిత ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ప్రచారంలో భాగంగా పెద్ద ఎత్తున గ్రామ ప్రజలతో కలిసి గ్రామంలోని 12 వార్డులలో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నల్లపోతుల అనిత ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ సహాయ సహకారంతో గ్రామంలో రోడ్డు వైండింగ్ తో పాటు మధ్యలో లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. దీంతోపాటు గ్రామంలో గ్రంథాలయం, ఓపెన్ జిమ్ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. గ్రామంలో క్రికెట్ ఆడే విధంగా స్టేడియం ఏర్పాటు చేస్తామని తద్వారా మమ్మల్ని ఆశీర్వదించాలని సర్పంచ్ అభ్యర్థి నల్లపోతుల అనిత ప్రేమ్ కుమార్ పదర గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాజకీయ కుటుంబ నేపథ్యం మాది
గతంలో మా భర్త నల్లపోతుల ప్రేమ్ కుమార్ తాజా మాజీ సర్పంచ్ గా ప్రజల మండల కేంద్రంలో నీళ్ల వసతులతో పాటు.. పెద్దిరాజ్ షాప్ నుంచి మాల కాలనీ వరకు 500 మీటర్ల వరకు 50 లక్షల వ్యయంతో సిసి రోడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని. మా ఆయన సర్పంచ్ గా ఉన్నప్పుడు ఎవరు చనిపోయిన అంత్యక్రియలకు సహకరించామని ఆమె వివరించారు. అదేవిధంగా ఆలయాలకు తోచినంత విధంగా సహాయ సహకారాలు అందించామని గతంలో దుర్గామాతకు తులం బంగారం మా ఆయన సర్పంచ్ గా ఉన్నప్పుడు ఈయడం జరిగిందని వ్యాఖ్యానించారు. అదేవిధంగా గ్రామంలో పండుగ వేడుకలకు అన్నదాన కార్యక్రమం తో పాటు సామాజిక కార్యక్రమాలు గతంలో చేశామని స్పష్టం చేశారు. తద్వారా ప్రజల గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే ప్రజల గ్రామం రూపురేఖలే మారుస్తామని అన్నారు. ప్రచారంలో గ్రామ ప్రజలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున సర్పంచ్ అభ్యర్థి వెంట ప్రచారంలో పాల్గొన్నారు

## ఒక్కసారి అవకాశం కల్పించండి..

**–గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**
**–గువ్వలోనిపల్లి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి**
**– సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి నరసింహ**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**



గువ్వలోనిపల్లి గ్రామ సర్పంచ్ గా గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి చూపిస్తామని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి నరసింహ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మా భర్త పానుగంటి నరసింహ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందడం జరిగిందని ఆమె వ్యాఖ్యానించారు. తద్వారా గ్రామ ప్రజలు ఈసారి మమ్మల్ని సర్పంచ్గా ఆశీర్వదిస్తే గ్రామంలో మౌలిక వసతులతో పాటు విద్య, వైద్యం యువతకు ఉపాధి కల్పన కల్పిస్తామని గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. గ్రామంలో పారిశుద్ధ్య లోపం లేకుండా గ్రామం పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ తో పాటు పుష్కర ఘాటు కొరకు ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు. గ్రామంలో గోశాల ఏర్పాటు చేసి, ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు వచ్చే విధంగా పరిపాలన అందిస్తామని గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. గతంలో మేము సేవా కార్యక్రమంలో భాగంగా డిండి గ్రామంలో సాయిబాబా టెంపుల్ నిర్మాణం చేయడం జరిగిందని అదే స్ఫూర్తితో గ్రామంలో నూతనంగా అంజనేయ స్వామి ఆలయం ఏర్పాటు చేశామన్నారు. కాగా గ్రామంలో 860 ఓట్లు ఉన్నాయని వార్డ్ మెంబర్లు 8 మంది ఉండగా అందులో ఏడు మంది వార్డ్ మెంబర్లు ఏకగ్రీవం ఎన్నిక అయ్యారని మిగతా ఒక వాడు కు సర్పంచ్ స్థానానికి పోటీ జరుగుతుందని తద్వారా గ్రామ ప్రజలు గ్రహించి, తమను గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట గ్రామ ప్రజలు యువకులు, వృద్ధులు , తదితరులు ఉన్నారు

# విజయ్ దివస్ స్ఫూర్తిని భావితరాలకు అందించాలి







**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 09:**
గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు చరిత్రత్మక విజయంగా నిలిచిన డిసెంబర్ 9వ తేదీన విజయ్ దివాస్ కార్యక్రమాన్నికి గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయకుడు,మాజీ గద్వాల మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ పాల్గొని ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ తల్లికి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.పార్టీ కార్యాలయం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ..తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో ఢిల్లీని వణికించి ప్రత్యేక రాష్ట్ర ప్రకటనను సాధించిన రోజు డిసెంబర్ 9 విజయ్ దివస్ స్ఫూర్తిని భావితరాలకు అందించాలని తెలిపారు.ప్రత్యేక తెలంగాణ బిల్లు కోసం పార్లమెంటులో పోరాడిన తీరును గుర్తుచేసుకున్నారు.ప్రాణాలను



పణంగా పెట్టి తెలంగాణను సాధించిన కేసీఆర్ త్యాగం చిరస్మరణీయమని అభివర్ణించారు.తెలంగాణ కోసం చేపట్టిన నిరాహార దీక్షలు ప్రజల్లో ఉద్యమ జ్వాలను రగిలించాయని,కేసీఆర్ ధైర్యం అచంచల నిబద్ధత రాష్ట్ర సాధనకు మూలశక్తిగా నిలిచిందని గుర్తుచేశారు.ఉద్యమకారులత్యాగాలు,విద్యార్థుల ప్రాణత్యాగాలు,ప్రజల మద్దతు ఇవి తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి పునాది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు,వెంకటేశ్వర రెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ యూసఫ్,మోనేష్,మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ నాయుడు,మధు,జనార్ధన్ రెడ్డి,ప్రణయ్,రామచంద్రుడు,శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,కురవ పల్లయ్య,ఈశ్వర్ నాయుడు,లక్ష్మీకాంత్ రెడ్డి,శ్రీరాములు,రఘు నాయుడు,భాస్కర్ గౌడ్,లక్ష్మిరెడ్డి,వీరేష్,గౌడ్,కృష్ణారెడ్డి,మహేష్,వీరేష్,కమ్మరి రాము,వడ్డే కృష్ణ,మెకానిక్ మధు,రాజేష్,కిషోర్,భాస్కర్,గంగన్న,శంకర్,గౌడ్,అంజి,శేఖర్,వెంకటేష్,వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రాంకిష్టయాపల్లి గ్రామంలో వినూత్నంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి శిరీష





**డిసెంబర్-9-ధన్వాడ (ప్రజా జ్యోతి)**
ధన్వాడ మండలం రాంకిష్టయాపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శిరీష తన ప్రచారాన్ని వినూత్న పద్ధతిలో నిర్వహించారు గ్రామ ప్రజల మధ్య పల్లె సొబగులు ప్రతిబింబించే విధంగా మటన్ కొట్టి రోటేలు చేస్తూ వారితో కలిసిమెలిసి గడిపారుఈ కార్యక్రమంలో మహిళలు యువత గ్రామ పెద్దలు పాల్గొని శిరీషను అభినందించారు ప్రజల సమస్యలు అవసరాలు అభివృద్ధి ప్రణాళికలపై శిరీష ఈ సందర్భంగా గ్రామస్తులతో చర్చించారు గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని అందరి మద్దతుతో సర్పంచ్ పదవిని సాధించి సేవ చేస్తానని ఆమె తెలిపారు గ్రామంలో శిరీష నిర్వహించిన ఈ ప్రత్యేక ప్రచార విధానం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది

## కిష్టాపూర్‌లో ఇంటింటా ప్రచారం చేసిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గండి బాలరాజ్



**డిసెంబర్-9 ధన్వాడ (ప్రజా జ్యోతి)**
ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గండి బాలరాజ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కలిసి సమస్యలు తెలుసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలపై తన ప్రణాళికలను గ్రామస్తులకు వివరించారుఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు తమ సమస్యలను తెలియజేయగా అవి పరిష్కరించడానికి కృషి చేస్తానని బాలరాజ్ హామీ ఇచ్చారు స్థానిక యువత మహిళలు పెద్దలు ఆయన ప్రచార కార్యక్రమంలో పాల్గొని అభ్యర్థికి అభినందనలు తెలిపారుకిష్టాపూర్ గ్రామంలో గండి బాలరాజ్ చేసిన ఈ ఇంటింటా ప్రచారం చురుకుగా కొనసాగుతోంది ప్రజల ఆశీర్వాదం తో సర్పంచ్ అయితే గ్రామ అభివృద్ధి కీ కృషి చేస్తన్నారు

## మల్దకల్ మండలంలో 66 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగం

**మల్దకల్ డిసెంబర్ 08(ప్రజా జ్యోతి డివిజన్):**
మల్దకల్ మండలంలో మంగళవారం 66 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు.ప్రక్రియ సజావుగా సాగుతుండగా,పోస్టల్ బ్యాలెట్ జారీ విధానం, అనుసరించాల్సిన నియమాలు, ఓటర్ల ధృవీకరణ వంటి మొత్తం ప్రక్రియను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు పరిశీలించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సందర్శన సందర్భంగా జాన్సీరాణి ఎమ్మార్వో కూడా వెంట ఉన్నారు.పోస్టల్ బ్యాలెట్ జారీ ప్రక్రియను ఉద్యోగులతో మాట్లాడి తెలుసుకుని,నిర్వహణ విధానాన్ని సమీక్షించారు.ఈ పోస్టల్ బ్యాలెట్ డ్యూటీలో ఏం.మహేందర్ (ఆర్ ఐ),రామాంజనేయులు గౌడ్ (లెక్చరర్),ఆంజనేయ రెడ్డి (ఎంపిడిఓ),ఎం ఈ ఓ సురేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## బీమా సఖి యోజన

**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 09:**
గద్వాల జిల్లా కేంద్రంలోఎల్ఐసి బ్రాంచ్ ఆఫీస్ నందు భీమాసకి ఏజెంట్స్ మీటింగ్ సందర్భంగా ఎల్ఐసి ఆఫీస్ ఆవరణలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కులశేఖర్ బీమా సఖి యోజన ప్రారంభించి ఈ రోజువరకు ఒక సంవత్సరం అయినందున కేకు కట్ చేశారు.ఇందులో భాగంగా ఎల్ఐసి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి. రంగారావు మాట్లాడుతూ..భీమా సఖి ఏజెంట్ స్కీమ్ ప్రారంభించిన రెండు సంవత్సరాలలోపు దేశవ్యాప్తంగా దాదాపు 3,00,000 మంది బీమా సఖి ఏజెంట్లను నియమించడం గొప్ప విజయం.భీమా సఖి స్కీమ్ ద్వారా మహిళలకు ఎల్ఐసీ ఏజెంట్ గా పనిచేసి అవకాశాన్నీ కల్పించడం అందులోను పరిమితులకు లోబడి నెలకు కొంత పారితోషికాన్ని ఇవ్వడం వలన ఇది సాధ్యమైంది.

దేశంలో మహిళలు ఎక్కువ మంది నిరుద్యోగులుగా ఉన్నారు. పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదువుకొని ఉద్యోగం లేనివారు మహిళలు ఇంకా ఎక్కువగా ఉన్నారు పదో తరగతి చదివి గృహిణులుగా కొనసాగుతూ ఏదోఒక స్వతంత్ర వృత్తి చేస్తూ చురుకుగా ఉండాలని కోరుకునే వారు చాలా మంది ఉన్నారు. అందుచేత ఈ భీమా సఖి వారందరికీ ఒక సదవకాశంగా లభించింది

ఇన్సూరెన్స్ ను ప్రజలు ఇప్పటికి కూడా తమంతకు తామే కొనుకోవడం లేదు ఎవరో ఒకరు ఇన్సూరెన్స్ ప్రాధాన్యత గురించి చెబితే తప్ప ముందుకు రారు అందుచేత అలా చెప్పే క్రమంలో మహిళలు ఇన్సూరెన్స్ గురించి ప్రస్తావిస్తూ దాని ప్రాముఖ్యతను చెప్పడానికి ప్రయత్నం చేస్తే ఎక్కువ మంది కన్విన్స్ అయ్యే అవకాశం ఉంది.చురుకుగా పనిచేసే మహిళలు ఇన్సూరెన్స్ ఏజెంట్ గా మారితే పురుషుల కన్నా ఎక్కువ మంది సక్సెస్ అయినట్లు కూడా చరిత్ర చెబుతోంది. ఇక పాలసిదారుల ఆరోగ్య ,ఆర్థిక విసయాలను అంచన





వేయడంలో పురుషుల కన్నా మహిళలు ఎక్కువ సఫలం అవుతారు.అంతే కాకుండా వివరాలు సేకరించడంలోనూ సేకరించిన వివరాలను ఆఫీస్‌కు సమర్పించడంలోనూ మరియు ఆఫీస్ సిబ్బందితో నూతన వ్యాపారాన్ని కంప్లీట్ చేయించుకోవడంలోనూ మహిళల కి ప్రత్యేకత ఉన్నది.పైచదువులు చదవలేని మరియు గృహిణిగా మారిన అనేక మంది మహిళలు ఈ భీమా సఖి ఏజెంట్లుగా మారితే వారికి వారి కుటుంబానికే కాకుండా సంస్థకు మరియు దేశ ఆర్థిక ప్రగతికి ఉపయోగపడినవారవుతారు.మనం అందరం కూడా అలాంటి భీమా సఖి గా ఆసక్తిగా ముందుకు వచ్చిన మహిళలందరినీ బాగా ప్రోత్సహించాలి క్రమం తప్పకుండా కావాల్సిన సహాయ సహకారాలను అందించాలి.మారుతున్న కాలమాన పరిస్థితుల్లో నూతన జనరేషన్ను ఆకట్టుకోవాలంటే మహిళా ఏజెంట్లు ఎల్ఐసీ ఆఫ్ ఇండియాకు ఎంతో అవసరం దీనిని గుర్తించడం మనందరి కర్తవ్యం.ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కులశేఖర్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ బి రంగారావు ఏబీఎన్ శ్రీనివాసులు,ఏవో దివాకర్,బీమా సఖి ఏజెంటు పాల్గొన్నారు.

# దామరగిద్దలో స్వతంత్రుల హోరాహోరీ ప్రచారం

## ప్రధాన పార్టీలకు గట్టి పోటీ

**దామరగిద్ద డిసెంబర్ 9(ప్రజాజ్యోతి):**
దామరగిద్ద గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మంగళవారం గ్రామంలో రాజకీయ వాతావరణం అత్యంత ఉత్కంఠభరితంగా మారింది. ప్రధాన రాజకీయ పార్టీల సర్పంచ్ అభ్యర్థులకు ఏమాత్రం తగ్గకుండా స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ ప్రత్యేకశైలిలో ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు.

గ్రామంలో ఉదయం నుంచే స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థులు తమ తనతన టీమ్‌లతో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రజలకు అభివృద్ధి పారదర్శకత సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని వివరించారు. రెండు నుంచి మూడు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉండటంతో“నువ్వా %–% నేనా “ అన్నట్టుగా ఒకరిని మరొకరు ఢీకొంటూ తమ ప్రభావాన్ని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రచారం సమయంలో అభ్యర్థుల అనుచరులు భారీగా ర్యాలీల్లో పాల్గొని తమ తమ అభ్యర్థులకు మద్దతును వ్యక్తం చేశారు. యువత మహిళలు వృద్ధులు ప్రచారంలో ఆసక్తిగా పాల్గొనడం గ్రామంలో ఎన్నికల జోష్ మరింత పెంచింది. స్వతంత్ర అభ్యర్థులు రాజకీయ పార్టీలపై విమర్శలు చేయకుండా తమ సేవా భావం గ్రామాభివృద్ధి పథకాలు సమస్యలపై అవగాహనను ప్రజలకు వివరిస్తూ ఓటు నిలువరించే ప్రయత్నం చేశారు. గ్రామ ప్రజలు కూడా అభ్యర్థుల మాటలను శ్రద్ధగా విని తమ




అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పోలిస్తే స్వతంత్ర అభ్యర్థులు కూడా ఈసారి ఎన్నికల్లో కీలక పాత్ర పోషించవచ్చని ప్రజల్లో చర్చ నడుస్తోంది. ముఖ్యంగా గ్రామ సమస్యలను బాగా అర్థం చేసుకున్న స్థానిక స్వతంత్రులు ప్రజల్లో మంచి ఆదరణను సంతరించుకుంటున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రచారం మరింత వేడెక్కే అవకాశం కనపడుతోంది. గ్రామంలోని ప్రతి వీధిలో ప్రతి వాడలో రాజకీయ చర్చలు సాగుతుండగా ఈసారి ఎవరు విజేత అవుతారో గ్రామ ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది.

# కందన్ పల్లి గ్రామంలో బీజేపీ అభ్యర్థి అంజప్ప ప్రచారం జోరుమయం



**దామరగిద్ద మంగళవారం 9 (ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండలంలోని కందన్ పల్లి గ్రామంలో బీజేపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంజప్ప మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకుని అభివాదం చేసిన ఆయన గ్రామ అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం అని సందేశం ఇచ్చారు. అంజప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ప్రధాన్ మంత్రి అవాస్ యోజన స్వచ్ఛ భారత్ రైతు సమ్మాన్ నిధి వంటి పథకాల ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. గ్రామ అభివృద్ధి కొనసాగాలంటే బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. అందరూ కలిసి బీజేపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంజప్పను ఉగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ వార్డ్ మెంబర్ అభ్యర్థులు చంద్రయ్య శ్రీదేవి కవిత కాశమ్మ భీమప్ప రాజు బసిడేపల్లి బసప్ప అలాగే గ్రామ ఆడపడుచులు పార్టీ కార్యకర్తలు యువ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంజప్పకు మద్దతు తెలిపారు.

# తాటికొండలో రాజకీయ మార్పుల వెల్లువ

**– ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి శ్రీధర్ రెడ్డి దంపతులు**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 09 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు ఉత్కంఠభరితంగా మారుతోంది. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన కీలక నాయకులు, కార్యకర్తలు వరుసగా రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రక్రియ కొనసాగుతోంది.ఈ క్రమంలో భూత్పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి దంపతులు మరియు వారి అనుచరులు మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్), కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్నె జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వీరికి నాయకులు కండువాలు కప్పి హర్షాతిరేకంగా స్వాగతం పలికారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తాటికొండ గ్రామ సర్పంచ్‌గా కల్పన శ్రీధర్ రెడ్డి ఏకగ్రీవంగా విజయం సాధించిన విషయం ఈ సందర్భంగా గుర్తుచేశారు. గ్రామ అభివృద్ధి పట్ల ఆ దంపతుల కృషిని ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రశంసించారు. “తాటికొండ గ్రామ అభివృద్ధి కోసం



ప్రభుత్వం అందించే ప్రతి పథకం, ప్రతి నిధి గ్రామ ప్రజలకు చేరేలా కృషి చేస్తాం” అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ



**మహబూబ్ నగర్ డిసెంబర్ 09 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి మధు సూదన్ గౌడ్, ఆర్%డ%బీ డిప్యూటీ ఈఈ సంధ్యతో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఈ విగ్రహం ఏర్పాటు కాగా, ఆవిష్కరణ అనంతరం అధికారులు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, సాంస్కృతిక వారసత్వం గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు మైనర్ డ్రైవింగ్ బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన

**– హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రాములు గౌడ్**

**దామరగిద్ద డిసెంబర్ 9(ప్రజాజ్యోతి):**
దామరగిద్ద ఎస్ఐ పి. రవి ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలు మైనర్ డ్రైవింగ్ బాల్యవివాహాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ప్రజలకు ముఖ్య సూచనలు అందిస్తూ పెరుగుతున్న సైబర్ మోసాల నుండి ఎలా జాగ్రత్త పడాలో వివరించారు. అనుమానాస్పద లింకులు తెలియని ఫోన్ కాల్స్‌కు స్పందించకూడదని వ్యక్తిగత వివరాలు ఎవరికీ షేర్ చేయవద్దని అప్రమత్తం చేశారు. అదే విధంగా మైనర్ డ్రైవింగ్ చట్టపరంగా తీవ్రమైన నేరమని చిన్నారులతో వాహనాలు నడిపిస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు అవుతాయని తెలిపారు. రహదారి భద్రత కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం బాల్యవివాహాలపై మాట్లాడుతూ ఇది చట్టవిరుద్ధమే కాక పిల్లల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక చెడు పద్ధతి అని, ఎవరైనా బాల్యవివాహాలు జరిపించే ప్రయత్నం చేసినచో వెంటనే పోలీసులు లేదా బాలల సంరక్షణ విభాగానికి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రాములు గౌడ్ పోలీస్ సిబ్బంది అపర్ణ అఖిలభారతి వెంకటేశ్వరమ్మ స్థానిక ప్రజలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విఠలాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



**దామరగిద్ద డిసెంబర్ 9(ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు చోటుచేసుకున్నాయి. నారాయణపేట మాజీ ఎమ్మెల్యే యస్. రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీఆర్ఎస్ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో కె పరుశురాం రెడ్డి కె దామోదర్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి గాజుల వీరప్రసాద్ టప్పా మాణిక్యప్ప తదితరులు ఉన్నారు. అనంతరం దామరగిద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుట్టలి శ్రీనివాస్ బోయినీ శ్రీను గుట్టలి చిన్న శ్రీను బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రభులింగం గుట్టలి కృష్ణయ్య టప్పా రామచందర్ నల్లగుట్ట నర్సిములు ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి ఎడ్ల నర్సప్ప ఎమ్ అమ్మణ్ణ వార్డ్ సభ్యులు బండి విరమణి నరేష్ ఎమ్ అంజప్ప తలారి అంజప్ప మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## మొగలి రావులచెరువు సర్పంచ్ ఏకగ్రీవం

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 09:**
జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం మొగలి రావులచెరువు గ్రామంలో ఏకగ్రీవమైన మహిళ జయమ్మ సోమేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ కే.రాణి నరేష్ వీరిని గ్రామస్తులు గ్రామం అభివృద్ధి కొరకే ఏకగ్రీవము చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.



# రెండు గ్రామాల సర్పంచులు ఏకగ్రీవం

### 14 పంచాయతీలకు ఎన్నికలు... 47 మంది సర్పంచ్ పీఠం కోసం పోటీ...

**మాగనూర్, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)**

మాగనూర్ మండలం గురురావు లింగంపల్లి,తలంకేరి గ్రామాల సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. లింగంపల్లిలో ఉప్పరి శైలజ,రంగమోళ్ళ వాణి, ఇడిగి లక్ష్మీదేవమ్మ, వర్క్యూర్ రాధమ్మ, ఈడిగి రాధమ్మ సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేశారు. మంగళవారం శైలజ, వాణి,వర్కుర్ రాధమ్మ, రాధమ్మ తమ నామినేషన్ పత్రాలు ఉపసంహరించుకోగా ఈడిగి లక్ష్మీ దేవమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లింగంపల్లి లో ఉన్న 8 వార్డులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. తాళంకిరిలో శాంతోల అనిత, ఉప్పరి పోలమ్మ సర్పంచ్ స్థానాలకు నామినేషన్ వేశారు. శాంతోల అనిత తన నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకోవడంతో ఉప్పరి పోలమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆరు వార్డు స్థానాలు కూడా ఏకగ్రీవం అయ్యాయి. రెండు గ్రామాల్లో అన్ని పార్టీల నాయకులు, గ్రామస్తులు ఏకగ్రీవానికి కృషిచేసి ఐక్యతను చాటుకున్నారు. తలంకేరిలో నూతన సర్పంచ్ భర్త గతంలో ఎన్నికలలో ఓడిపోవడంతో పోటీ లేకుండా గ్రామస్తుల అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యువకులు చెప్పుకొచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని గ్రామస్తులు కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఉప సర్పంచ్ గా అవకాశం ఇద్దరు యువకులకు రావడం విశేషం. తాళంకేరిలో ఫార్మర్ శ్యామ్, లింగంపల్లిలో ఆంజనేయులుకు గ్రామస్తులు పట్టం కట్టారు. గ్రామంలో అభివృద్ధి చేసి చూపిస్తామని



సిర్రా ఆంజనేయులు
లింగంపల్లి ఉప్పసర్పంచ్



పార్మర్ శ్యామ్ (తాళంకేరి)
ఉప్పసర్పంచ్

యువకులు ప్రజలకు మాటిచ్చారు.మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో మాగనూర్ మండలంలో 16 గ్రామ పంచాయతీల గాను రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అవ్వగా మిగిలిన 14 గ్రామ పంచాయతీలకు గాను 47 అభ్యర్థులు పోటీలో ఉన్నారు.140 వార్డ్ స్థానాలకు 30 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి.110 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు.

# కూతురు ప్రేమ వివాహం.... సర్పంచ్ అభ్యర్థిగా తండ్రికి పోటీ





**మాగనూర్, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో చిత్ర విచిత్ర సంఘటనలకు వేదికగా నిలుస్తున్నాయి. స్థానిక రాజకీయాల్లో పట్టు సాధించేందుకు, ప్రతిష్ఠ నిలుపుకోవడానికి కుటుంబ సభ్యులే ఒకరిపై ఒకరు పోటీకి దిగుతున్నారు.అనేక గ్రామాల్లో సర్పంచ్ పీఠం కోసం భార్యాభర్తలు, అత్తాకోడళ్లు, తల్లీకూతుళ్లు, అన్నదమ్ముళ్లు వంటి బంధువులు ఒకరికొకరు పోటీ పడుతున్నారు. నారాయణపేట జిల్లా,మాగనూర్ మండలం కొల్పూర్ సర్పంచ్ స్థానానికి తండ్రి, కూతురు పోటీకి దిగారు. ఎస్సీ జనరల్ రిజర్వ్డ్ కావడంతో సర్పంచ్ పదవి కోసం ఏకంగా తండ్రి, కూతురే ప్రత్యర్థులుగా పోటీ పడుతున్నారు. తండ్రి ముద్దు రాములు, కూతురు ముద్దు నవ్య నామినేషన్ దాఖలు చేశారు. ముద్దు నవ్య అదే గ్రామానికి చెందిన %ఎజ% నరసింహను 2011లో ప్రేమ వివాహం చేసుకుంది. వీరి కుటుంబాల మధ్య సంబందాలు లేనట్లు ఆరోపణలు ఉన్నాయి. వీరి మధ్య మాటలు కూడా లేవని గ్రామస్తుల వినికిడి. ఇదివరకే నవ్య తండ్రి ముద్దు రాములు పలుమార్లు ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయారు.తన ఆస్తి సైతం కోల్పోయారు. ప్రజా ప్రతినిధిగా ఉండాలని అకాల ఆంక్షతో నేటి వరకు కూడా ఎన్నికలలో పోటీ చేస్తూనే ఉన్నారు. ముద్దు రాములుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలపగా,కూతురు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉన్నారు. మొత్తం గ్రామంలో దాదాపు 1600 ఓట్లు ఉండగా 10 వార్డులు ఉన్నాయి.సర్పంచ్ స్థానానికి మొత్తం ముగ్గురు పోటీ చేస్తుండగా తండ్రి, కూతురు పోటీలో ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కుటుంబ సభ్యులే ఒకరిపై ఒకరు పోటీ పడటం వల్ల, ఆ కుటుంబంలోని ,మద్దతు బంధువులు ఎవరికి ఓటు వేయాలో తికమక పడుతున్న పరిస్థితి. ముద్దు రాములు చిరకాల స్వప్నం ప్రజా ప్రతినిధిగా కల నెరవేరనున్నట్లు గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

# పాలమూరు యూనివర్సిటీకి గోల్డ్ మెడల్ ఘనత

### – రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో రమావత్ రవికుమార్ విజయం

**మహబూబ్ నగర్ డిసెంబర్ 09 ( ప్రజా జ్యోతి బ్యూరో)**

పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి రమావత్ రవికుమార్ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి విశేష ప్రాచుర్యం పొందాడు. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో సి.ఎస్.ఎమ్. మొదటి సంవత్సరం చదువుతున్న రవికుమార్, సీనియర్స్ కేటగిరీలో బంగారు పతకం, జూనియర్స్ విభాగంలో కాంస్య పతకం సాధించి పాలమూరు యూనివర్సిటీకి గుర్తింపు తీసుకువచ్చాడు.ఆర్చరీ క్రీడల్లో గతంలో కూడా ఎన్నో పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన రవికుమార్, ఈ సారి రాష్ట్రస్థాయి విజయంతో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత పొందాడు.ఈ విజయాన్ని పురస్కరించుకుని మంగళ వారం పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ రవికుమార్‌ను శాలువాతో సన్మానించి గోల్డ్ మెడల్ అందజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ,'రమావత్ రవికుమార్ కు భవిష్యత్తులో మరింత మంచి అవకాశాలు ఉన్నాయి. యూనివర్సిటీ తరఫున అన్ని విధాల సహకారం అందిస్తాం" అని తెలిపారు.తన విజయంపై స్పందించిన రవికుమార్, "రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించడం చాలా ఆనందంగా ఉంది. నాకు మద్దతు, ప్రోత్సాహం అందించిన యూనివర్సిటీకి ధన్యవాదాలు" అని పేర్కొన్నాడు.

ఈ విజయంతో పాలమూరు యూనివర్సిటీ క్రీడా రంగంలో మరో అధ్యాయం చేరింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. రమేష్ బాబు, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా. ఎన్. చంద్రకిరణ్, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. డి. మధుసూదన్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. పి. రామరాజు, ఫిజికల్ డైరెక్టర్ డా. వై. శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఇటిక్యాల గురుకుల హాస్టల్లో విద్యార్థులకు రక్త పరీక్షలు







**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 09:**

గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండల కేంద్రంలో ఇటిక్యాల ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో గురుకుల హాస్టల్ లో 463 మంది విద్యార్థులకు గా ను 41 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది.డాక్టర్ రాధిక మాట్లాడుతూ..విద్యార్థులకు ముఖ్యంగా అలర్జీ, కడుపునొప్పి,విరోచనాలు,జ్వరము ఈ విధమైన ప్రాబ్లమ్స్ ఉన్నాయి హాస్టల్లోని కిచెన్ రూమ్,డైనింగ్ హాల్, స్టోరేజ్ రూములను పరిశీలించడం జరిగింది. అక్కడి కుకింగ్ వాళ్ల కు పరిశుభ్రతను ఆరోగ్య విద్యను బోధించడం జరిగింది ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని అడగడం జరిగింది. విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు హ్యాండ్ వాష్ గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి సీజనల్ వ్యాధుల గురించి తెలుపడం జరిగింది.నీటి సరఫరా కూడా ఆర్వో వాటర్ ట్యాంక్ ద్వారా నీటి సరఫరా విద్యార్థులకు అందించడం జరుగుతుంది.ఈ విధంగా విద్యార్థులకు తగు సూచనలను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక,స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్,గోకారమయ్య,హెల్త్ సూపర్వైజర్,టీచర్స్ శేఖర్ సూపర్వైజర్,రమేష్ హెల్త్అసిస్టెంట్,ఎలిజిబెత్, విశ్వనాథమ్మ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మహబూబ్‌నగర్‌లో "ఓటు చోరీ" ఉద్యమ వేగం

### – 500 పేజీల సంతకాల పత్రాలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ కు అందజేత



**మహబూబ్ నగర్ డిసెంబర్ 09 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "ఓటు చోరీ" క్యాంపైన్ మరింత వేగం అందుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా సేకరించిన 500 పేజీల సంతకాల స్పైరల్ బైండింగ్ కాపీలను మంగళ వారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌కు నాయకులు అందజేశారు. ఈ ఉద్యమానికి కాంగ్రెస్ నేతలు ఎంపీ ప్రవీణ్ కుమార్, మొహమ్మద్ రియాజుద్దీన్, పులిజాల రవి కిరణ్, చందు యాదవ్, శ్రీధర్, రాకేష్, రామకృష్ణ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు, వోటు మోసాలను అరికట్టేందుకు కొనసాగుతున్న ఈ ఉద్యమానికి ప్రజల నుండి విశేష స్పందన వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# హిందూపూర్‌లో ఎన్నికల కోడ్ అమలులో ఎక్సైజ్ దాడులు




## - భారీగా అక్రమ మద్యం పట్టివేత
## - ఎక్సైజ్ ఎస్సై శిరీష

**కృష్ణ డిసెంబర్ 9(ప్రజాజ్యోతి):**
కృష్ణ మండలం పరిధిలోని హిందూపూర్ గ్రామంలో ఎన్నికల నియమావళి అమలులో భాగంగా ఎక్సైజ్ శాఖ అధికారులు భారీగా అక్రమ మద్యం పట్టివేత నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్సై శిరీష ఆధ్వర్యంలోని బృందం మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ప్రత్యేక పర్యటన చేపట్టి అనుమానాస్పదంగా కనిపించిన కిరాణా షాపుపై దాడి చేశారు. తనిఖీల్లో పెద్ద మొత్తంలో అక్రమ మద్యం సీసాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ చర్యల్లో సిద్దప్ప తండ్రి నాసింగప్ప వద్ద 7.72 లీటర్లు, బస్వరాజ్ తండ్రి నర్సప్ప వద్ద 6.06 లీటర్ల అక్రమ మద్యం పట్టుబడింది. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రభావం చూపేందుకు ఈ మద్యం వినియోగించేందుకు ప్రయత్నించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. గ్రామంలోని కీలక ప్రాంతాల్లో పర్యవేక్షణను మరింత కఠినతరం చేయాలని ఎక్సైజ్ బృందం నిర్ణయించింది. ఎన్నికల కోడ్‌లో భాగంగా అక్రమ రవాణా, నిల్వ, పంపిణీ వంటి చర్యలను అసలు సహించబోమని ఎస్సై శిరీష హెచ్చరించారు. చట్టం ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ శివశంకర్ ఎస్ఐ రాజు




**దామరగిద్ద డిసెంబర్ 9(ప్రజాజ్యోతి):**
గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో దామరగిద్ద మండలంలోని గడిమున్కన్పల్లి క్యాతన్ పల్లి మొగల్ మడక కాన్కుర్తి గ్రామాల్లో నీ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను నారాయణపేట సీఐ శివశంకర్ ఎస్ఐ రాజు మంగళవారం ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. సమస్యాత్మకంగా గుర్తించిన ఈ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నాడు ఎటువంటి అంతరాయాలు లేదా అవాంఛనీయ పరిస్థితులు చోటుచేసుకోకుండా ముందస్తుగా అవసరమైన భద్రతా ఏర్పాట్లు పోలీస్ మొవ్‌మెంట్ ప్లాన్ సిబ్బంది డిప్లోయ్‌మెంట్ సర్వైలెన్స్ పరమైన అంశాలను అధికారులు సూక్ష్మంగా పరిశీలించారు. అదనంగా పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో రాకపోకలు సజావుగా సాగేందుకు మార్గదర్శకాలు పోలింగ్ రోజు స్థానిక పోలీస్ సిబ్బందికి ప్రత్యేక సూచనలు సేకరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు కావడంతో పహారా బందోబస్తును పెంచడం స్ట్రైకింగ్ ఫోర్స్ సిద్ధంగా ఉండడం ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతో సమన్వయం వంటి కీలక చర్యలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలు శాంతియుతంగా స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని సీఐ తెలిపారు.

# కలెక్టర్ పర్యవేక్షణలో పోలింగ్ సిబ్బంది నియామకాలు పూర్తిచేసిన అధికారులు

**మహబూబ్ నగర్ డిసెంబర్ 09 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లాలో జరుగనున్న తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది నియామక ప్రక్రియను మంగళవారం పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారిణి కాత్యాయని దేవి సమక్షంలో మూడవ విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పర్యవేక్షించారు. గండీడ్, మహమ్మదాబాద్, రాజాపూర్, నవాబ్ పేట, మహబూబ్ నగర్ మండలాల్లో తొలి విడత ఎన్నికలు జరగనున్నాయి. ఈ మండలాల్లోని పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని కంప్యూటరైజ్డ్ ర్యాండమైజేషన్ విధానం ద్వారా కేటాయించారు. పోలింగ్ రోజు ఎటువంటి ప్రభావం లేకుండా, పారదర్శకంగా ఓటింగ్ జరిగేందుకు ఈ ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు తెలిపారు.




ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్పి సీఈఓ మరియు ఇన్‌చార్జి డీపీవో వెంకట రెడ్డి, ఆర్‌డీఓ నవీన్ తదితర అధికారులు హాజరయ్యారు. ఎన్నికల సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, సిబ్బంది విధులకు హాజరై ఎన్నికల నిర్వహణను విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారులు సూచించారు.

# ఇంటింటి ప్రచారంలోసర్పంచ్ అభ్యర్థి తీలేటి హనుమంత రెడ్డి,



**నర్వ డిసెంబర్ 9 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రము సర్పంచ్ అభ్యర్థి టీనేటి హనుమంత రెడ్డి, మంగళవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, ఆయా వాడ ఇలా అభ్యర్థులతో గ్రామంలోని ఆయా వాడల్లో ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగించారు, ప్రతి ఇంట ఆయనకు మంచిది

# జడ్చర్లలో క్రిస్మస్ ఆనందోత్సవం



**మహబూబ్ నగర్ డిసెంబర్ 09 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని జడ్చర్ల నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు భక్తి, ఉత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల పట్టణంలోని సెంటినరీ ఎం.బి. చర్చి లో నియోజకవర్గానికి చెందిన పాస్టర్లు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన రెవరెండ్ డాక్టర్ జీవరత్నం క్రిస్మస్ సందేశం అందిస్తూ ప్రేమ, శాంతి, సేవాభావం మనిషి జీవితానికి మార్గదర్శకాలు కావాలని పిలుపునిచ్చారు. క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు, బైబిల్ ధ్యానం, గీతాలాపనలతో కార్యక్రమం సాగింది. అనంతరం క్రిస్మస్ కేక్ కటింగ్ జరిపి రాష్ట్రం మరియు దేశ ప్రజల శాంతి, అభివృద్ధి, సౌభ్రాతృత్వం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ కే. విలియం బూత్, కార్యదర్శి డి. సువార్త రాజ్, కోశాధికారి నాతాన్, రవిబాబు, స్టీవెన్ రాజ్, ఏలియా, రత్నం, ప్రకాష్, ఆశీర్వాదం, జాన్, భాస్కర్, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు గ్రామాలలో మంచి ఆదరణ

## -కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి
## -ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 09 ప్రజా జ్యోతి**
గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా మంగళవారం తాడూరు మండలం అంతారం, తుమ్మలసూగూర్,పాపగల్,గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల తరపున ప్రచారం శాసనసభ్యులు డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేరాజేష్ మాట్లాడుతూ గ్రామాలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్నా,సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్న కేవలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వల్లే అవుతుందనిఅన్నారు.ఇందుకుగాను గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులను మంచి మెజారిటీతో గెలిపించాలని ఆయా గ్రామాల ప్రజలను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కోరారు.ఎమ్మేల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

